జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం | 24 | ఆగస్టు | 2025 | పేజీలు: 13

### కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం...
కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ 2





# చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### మీర్పేట్ పెద్ద చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 23,(ప్రజా జ్యోతి):** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువుక సంబంధించిన అభివృద్ధి పనులను మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు.అనంతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ..మిగతా 2లో

### పొలాల అమావాస్య తెలంగాణ ప్రజలకు
# విశిష్టమైంది..



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .ఆగష్టు .23 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ ప్రజలకు రైతులకు పొలాల అమావాస్య ఎంతో విశిష్టమైంది అని ఈ రోజు ఆహా రాన్ని దానం చేయడం ద్వారా, దాతలు గొప్ప ఆధ్యాత్మిక సంతృప్తిని పొందుతారు అన్నదానం చేయడం అనేది కేవలం భోజనం అందించడం కాదు, అది ఒక దైవికమైన, పవిత్రమైన కార్యం, దాని ఫలితం మహా ప్రసాదం వలె ఉంటుంది అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. పొలాల అమావాస్యను పురస్కరించుకుని శనివారం బోయినపల్లి తోకట్ట లోగల కట్ట మైసమ్మ ఆలయంలో జరిగిన కార్యక్రమానికి ..మిగతా 2లో



### కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బస్తీలలో మౌలిక సదుపాయాలు
# అస్తవ్యస్తం

### ప్రజల్లోకి వెళ్లి సమస్యలను తెలుసుకోండి
### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బస్తీలలో మౌలిక సదుపాయాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ..మిగతా 2లో

### దేవాలయ అభివృద్ధికి
# తమ వంతు కృషి

### పానకాల లక్ష్మీనరసింహస్వామిని దర్శించిన ఎమ్మెల్యే



**కేశంపేట ఆగస్టు23(ప్రజా జ్యోతి):** అడవి ప్రాంతంలో కొండలపైన వెలసిన పానకాల లక్ష్మీనరసింహస్వామిని ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని సంతపూర్ గ్రామ శివారులో కొండలలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు ప్రతి సంవత్సరం శ్రావణమాస ఆఖరు శనివారం రోజున నిర్వహించారు. స్వయంభుగా వెలసిన పానకాల లక్ష్మీ నరసింహ స్వామి అడవి ప్రాంతంలో ఉండడంతో అటవీ శాఖ అధికారులు ..మిగతా 2లో

## చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



**మొదటి పేజీ తరువాయి...**

సబితా ఇంద్రారెడ్డి కోరారు. చెరువు సుందరీకరణ పనులు పూర్తయితే మంచి వాతావరణంలో ప్రజలు వాకింగ్ చేసుకుంటూ సేద తీరుతూ ప్రకృతిని ఆస్వాదిస్తూ మంచి ఆరోగ్యంగా ఉండే విధంగా అందరికీ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, శ్రీను నాయక్, రాజ్ కుమార్ , నర్సి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రాజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పొలాల అమావాస్య తెలంగాణ ప్రజలకు విశిష్టమైంది..



**మొదటి పేజీ తరువాయి...**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, ముఖ్య అతిధిగా ఫల్గుణి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరము ఆలయ ము లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమం లో ఆలయ నిర్వాహకులు , క్రాంతి . విట్టల్ రావు , విజయలక్ష్మి , వరప్రసాద్ , కాంగ్రెస్ నాయకుడు , బద్రీనాథ్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు

## దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి



**మొదటి పేజీ తరువాయి...**

అభివృద్ధి చేయడానికి నిరాకరిస్తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దేవాలయానికి విద్యుత్ సరఫరా అందిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కొండపై వెలసిన స్వామిని దర్శించుకోవడానికి మండలం తో పాటు ఇతర మండలాలకు చెందిన వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు కేశంపేట లోని రాఘవేంద్ర హెూటల్ యజమాని గాండ్ల అంజయ్య భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు

# కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం...

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**సికింద్రాబాద్ ఆగష్టు 23 (ప్రజా జ్యోతి):** 3వ వార్డు మడ్ ఫోర్ట్ కంటోన్మెంట్ క్వార్టర్స్ ఏరియాలోని బస్తీ వాసుల నీటి ఎద్దడిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం నూతన బోర్ వెల్ వేయించారు.ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే,కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద పాటు కలసి పాల్గొని బోర్ వెల్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని,రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితం కావాలని,తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎన్నో ఏళ్ల నుంచి మంచినీటి వసతికి కూడా ఇబ్బందులు పడుతున్న ఈ కాలనీవాసులు సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తీసుకువచ్చి మొదటగా మంచినీటి సమస్య,అంతర్గత రహదారులు,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి కృషి చేస్తున్నానని,అందరు సహకరించాలని,భవిష్యత్తులో అవసరమైతే మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.

**బస్తీ బాట**



బస్తీలలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేపట్టిన బస్తీబాట పర్యటనలో భాగంగా 3వ వార్డు మడ్ ఫోర్డ్ కంటోన్మెంట్ క్వార్టర్స్ ఏరియాలోని డ్రైవర్ క్వార్టర్స్,స్వీపర్ క్వార్టర్స్,అంబేద్కర్ నగర్ బస్తి,నల్ల పోచమ్మ తల్లి,ఎల్లమ్మ తల్లి దేవాలయాల ప్రాంతాలలోని బస్తీలలో ఎమ్మెల్యే,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో క్షేత్రస్థాయిలో పర్యటించి బస్తీ వాసుల సమస్యలను తెలుసుకుని సంబందిత అధికారులతో మాట్లాడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.అదేవిధంగా బోయిన్ పల్లి చిన్నతోకట్టలోని కట్ట మైసమ్మతల్లి దేవాలయంలో అమావాస్య సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బస్తీలలో మౌలిక సదుపాయాలు అస్తవ్యస్తం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వంపై ప్రజలు విసుగెత్తిపోయారని, ఏ సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని కరెంటు, డ్రైనేజ్ ,రోడ్లు ,మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లోకి వెళ్లి పాదయాత్రల ద్వారా వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ప్రజలు సతమతమైపోతున్నారని, గత పది ఏళ్లలో కెసిఆర్ ప్రభుత్వంలో ఎంతో ఆనందంగా హాయిగా జీవించేవారని నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని, అందరూ కూడా బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. కనీసం శాంతి భద్రతలు కూడా పట్టించుకునే స్థితికి నోచుకోవడం లేదని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పే విధంగా ముందుకు వెళ్లాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మహేశ్వరి శ్రీహరి, పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్లు, తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు

# సిద్ధం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 23(ప్రజా జ్యోతి):** ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణకు వరి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. శనివారం ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం సేకరణ నిమిత్తం ఏర్పాట్లపై ముందస్తు కార్యాచరణ ప్రణాళిక పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఖరీఫ్ సీజన్ లో సన్న రకం వరి ధాన్యం సేకరణ ఉండనున్నట్లు దానికి అనుగుణంగా అదనంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలన్నారు. జిల్లాలో లక్షా 5వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం లక్ష్యం కాగా దొడ్డు రకం 31200 మెట్రిక్ టన్నులు, సన్న రకం 73800 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణకు అంచనాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు అనుగుణంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సమస్యలు తలెత్త కుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూనిక, తేమ, తూర్పారబట్టే యంత్రాల ఏర్పాటుతో పాటు సంచులను అందుబాటులో ఉంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి రాజా రత్నం, డిసివిఎస్ఓ సుదర్శన్, డిఎంసిఎస్ మోహన్ కృష్ణ, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, డిసిఓ నాగార్జున, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రణాళిక బద్ధంగా కష్టపడి జీవితంలో ఉన్నతంగా ఎదగాలి

**ఇంటర్మీడియట్ విద్య జాయింట్ సెక్రెటరీ జ్యోత్స్న రాణి**




**పరిగి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఇంటర్మీడియట్ విద్య జాయింట్ సెక్రటరీ జ్యోత్స్నా రాణి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రణాళికబద్ధంగా నిరంతరం కృషి చేయాలని, అదేవిధంగా జీవితంలో 25 సంవత్సరాలు కష్టపడి చదివితే మిగితా 75 సంవత్సరాల జీవిత కాలాన్ని సుఖవంతంగా గడపవచ్చని అన్నారు. ఐపిఈ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న నిధులను వినియోగించుకోవాలని మెరుగైన వసతులను కల్పించాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఎం.పి. సి లో 463/470 మార్కులతో జిల్లా టాపర్ గా నిలిచిన జి.భవానిని ఇంటర్మీడియట్ విద్య జాయింట్ సెక్రటరీ జోత్స్నా రాణి అభినందించి వారి తల్లి స్వర్గీయ ఎల్. లక్ష్మీబాయి స్మారకార్థం వెండి పతకాన్ని అందించి సన్మానించారు. సిఈసి కాలేజ్ టాపర్ గా నిలిచిన వికలాంగ విద్యార్థి విజయ్ ను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్య జాయింట్ సెక్రటరీ జ్యోత్స్నారాణి ని మెడికల్ బోర్డు డి.డి విద్యుల్లత ను జిల్లా నోడల్ అధికారి శంకర్ ను కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తోపాటు అధ్యాపక బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి శంకర్ , మెడికల్ బోర్డు డి. డి విద్యుల్లత, కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## దేవి కలెక్టివ్ తొలి అధికారిక సమావేశం ప్రారంభం

**మహిళా సాధికారతకు వేదిక**




**అమీర్ పేట్,ఆగస్టు23(ప్రజాజ్యోతి) :** మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'దేవి కలెక్టివ్ తమ తొలి అధికారిక సమావేశం ఘనంగా జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి వివిధ రంగాలకు చెందిన మహిళా వ్యాపారవేత్తలు, గొప్ప ఆశయాలు న్నవారు, తమ కలను సాకారం చేసుకోవాలనుకునే వారంతా హాజరయ్యారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 'ప్రధాన్ దేవి' అనంతిక సనీల్‌కుమార్ (8 వసంతాలు చిత్రంలో నటి), గౌరవ అతిథిగా 'బేబక్క'గా సుపరిచితురాలైన మధు నెక్కంటి (బిగ్ బాస్ ఫేమ్) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అనంతిక సనీల్‌కుమార్ 'దేవి మ్యాగజైన్'ను ఆవిష్కరించారు. ఇందులో, 'దేవి' సభ్యులు, స్థానిక మహిళా పారిశ్రామికవేత్తలు ప్రదర్శించిన సృజనాత్మకత, నూతన ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ సమావేశం పరస్పర సహకారం, నెట్‌వర్కింగ్‌ను పెంపొందించింది. దీంతో పాటు, మెంటల్ హెల్త్, స్వీయ అన్వేషణను ప్రోత్సహించడానికి 'డబుల్‌యూ థెరపీస్'కు చెందిన సౌమ్య భాస్ నిర్వహించిన హిప్నోథెరపీ, గత జన్మల రిగ్రెషన్ సెషన్స్ ప్రత్యేకంగా నిలిచాయి. ఛైర్‌పర్సన్, ఫౌండర్‌గా డాక్టర్ నీలిమ వేముల వ్యవహరి స్తున్నారు. వైస్ ఛైర్‌పర్సన్, కో ఫౌండర్‌గా డాక్టర్ కళ్యాణి గుడుగుంట్ల ఉన్నారు. అలాగే, కో ఫౌండర్, బ్రాండ్ కస్టోడియన్‌గా పల్లవి నాగళ్ల, ముఖ్య సలహాదారుగా రాజు మాదిపాడిగే ఉన్నారని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ

**ఆలయం వద్ద భక్తులకు అన్నదానం**



**తాండూర్ ఆగస్టు 23ప్రజా జ్యోతి :-** శ్రావణమాసం సందర్భంగా నెల రోజులపాటు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామివారికి పూజలు నిర్వహి ంచారు. తాండూర్ మండలం జిన్గుర్తి గ్రామంలో శనివారం రోజు స్థానిక భజన మండలి బృందం సభ్యులు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనం తరం భక్తులు పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వామి వారిని పల్లకిలో ఊరేగింపు నిర్వహించడంతో గ్రామానికి చెందిన మహిళా భక్తులు కొబ్బరి కాయలు కొట్టి, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పి రాములు భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. అలాగే శ్రావణమాసం ముగింపు సందర్భంగా అల్లాపూర్, చెంగోల్, కొత్లాపూర్,గౌతా పూర్ తదితర గ్రామాలలో ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నాగప్ప, శంకరప్ప, నర్సిములు, కమ్మరి కిషన్, రాంచెంద్రీ, మల్లప్ప, రాము, గోరక్షణ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిలాడిన శ్రీ సీతారామ స్వామి దేవాలయం





**యాలాల్ ఆగస్టు 23 ప్రజా జ్యోతి** శ్రావణమాసం ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు పల్లకి సేవా కార్యక్రమం ఆకట్టుకున్న మహిళల దీప ఆరాధన వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటుపల్లి శ్రీ సీతారాముల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది శ్రావణమాసం ముగింపు సందర్భంగా శనివారం కలిసి రావడంతో భక్తులు రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా పల్లకి సేవ కార్యక్రమాలు భజన మరియు మహిళలు దీపారాధనలు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఎఫ్ ఎస్ గిరి పగిడిపల్లి పగిడిపల్లి గ్రామానికి చెందిన వారి సతీమణి వారి కుటుంబ సమ్మేళనంతో ప్రత్యేక పూజలునిర్వహించారు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఈవో రాజేంద్రరెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ శ్యాంసుందర్రావు రాఘవేంద్రరావు హనుమంతురావు ఆలయ అర్చకుడు ఆదిరావు పంతులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది

## శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



మోమిన్ పేట్ఆగస్టు 23 (ప్రజా జ్యోతి) శనీశ్వరాలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని శని అమావాస్య రావడంతో శనివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిం చారు భక్తులు తమ మొక్కుబడులను తైలాభిషేకంతో ఘనంగా నిర్వహించారు భక్తులు సందడి నెలకొన్నది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణాన్ని నామస్మరణతో మారుమరోగింది భజనలు భక్తులు నిర్వహించారు అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు భక్తులు వేరే గ్రామాల నుంచి వచ్చి భక్తులు తమమొక్కులను చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ బృందం తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ భక్తరామాంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు



దోమ ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి ) : శ్రావణమాసం తుది శనివారం సందర్భంగా మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ శివారులోని రాయికుంట శ్రీ భక్తరామాంజనేయ స్వామి, విఘ్నేశ్వరుడు,నందీశ్వరుడు,జంట నాగుల కు వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,అడ్వకేట్ ఇంద్రసేన్ లు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ మేడిశెట్టి మల్లేశం,మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపేట ఆనంద్,గోపాల్, రాఘవేందర్ రెడ్డి,రాఘవేందర్,బోయిని కిరణ్, దిస్సంపల్లి మొగులయ్య,నరేష్,గుండుమల్ల మొగులయ్య,మంచవోని సారంగి,పూజారి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భగవద్గీత పారాయణం చెయ్యాలి

**బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్**



దోమ ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి ) : శ్రావణమాసం ముగింపు సందర్భంగా శనివారం నాడు మోత్కూర్ గ్రామ హనుమాన్ దేవాలయం దగ్గర బాలబాలికలు భగవద్గీత పారాయణం చేశారు.ఈ సందర్భంగా దిర్సంపల్లి మొగులయ్య పిల్లలకు అరటి పండ్లు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా భగవద్గీత బోధిస్తున్న రాములు,దేవాలయం కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ లను జిల్లా బీసీ ఉద్యోగాల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ ధనేశ్వర్ వారిని సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు వార్ల భాస్కర్, మేడిశెట్టి మల్లేశం,మరియు లింగయ్య, శంకరయ్య,మడుగు వెంకటయ్య,అడ్వకేట్ ఇంద్రసేన్,దేవాలయ కమిటీ కార్యదర్శి గుండుమళ్ళ మొగులయ్య,కొత్తపేట రాఘవేందర్,చెన్నయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి,మిలాద్ ఉన్ నబి పండుగలను

# ప్రశాంతంగా జరుపుకోవాలి

**ధారూర్ సిఐ రఘురాములు,**







ధారూర్ ఆగస్ట్ 23(ప్రజా జ్యోతి ) వినాయక చవితి వేడుకలను మిలాద్ ఉన్ నబీ పండుగలను ప్రశాంతంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ధారూర్ సిఐ రఘురాములు కోరారు.శనివారం ధారూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రాఘవేందర్ ఆధ్వర్యంలో మండపాల నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించి వారికి సిఐ రఘురాములు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన ధారూర్ సిఐ, రఘురాములు మాట్లాడుతు ఆన్లైన్ ద్వారా గణేష్ మండపాల ఏర్పాటు గురించి సకాలంలో తెలియజేయాలని,తద్వారా సిబ్బందిని కేటాయిం చడానికి వీలు ఉంటుందని సిఐ తెలిపారు. అదేవిధంగా నిర్వాహకులు పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన విగ్రహాలను పూజించాలని కోరారు .తాత్కాలికంగా మండపాలను విద్యుత్ స్తంభాలు రహదారులకు దూరంగా సురక్షితమైన ప్రదేశాలలో నిర్మించాలని ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకు ండాచూసుకోవాలనిముఖ్యంగా విగ్రహాలను మండపాలకు తరలింపు సమయాల్లో అదేవిధంగా నిమజ్జనం చేసే సమయాల్లో పోలీస్,శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.డిజె పటాకులు కాల్చడం నిషేధించినట్లు తెలిపారు.మైక్ ల వినియోగం ,వాల్యూమ్ స్థాయిలపై పరిమితులు పాటించాలని,ముఖ్యంగా అర్ధరాత్రి సమయాల్లో మండపాల వద్ద మైకులు వినియోగించ వద్దనితెలిపారు.జనసమూహాన్ని నివారించేందుకు తగినంత మంది వాలంటీర్లను నియమించాలని, సున్నితమైన ప్రాంతాలలో తాత్కాలిక వాలంటీర్లు 24 గంటలు ఉండేలాచూసుకోవాలని,గణేష్ మండపాల చుట్టు ముఖ్యంగా మండపాల వద్ద సిసికెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,మండపాల ప్రాంగణంలో తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఉండేలా చూసుకోవాలని,మండపాల చుట్టు జూదం,మద్యం సేవించడం ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు పూర్తిగా నిషేధం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు మత పెద్దలు,గ్రామాల యువజన సంఘాల సభ్యులు వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శికి ఘన నివాళులర్పించిన గంటి సురేష్



కొడంగల్ ఆగస్టు 23 ప్రజా జ్యోతి న్యూస్ : పేద ప్రజల కోసం, కార్మికులు కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని సీపీఐ పార్టీ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ లు అన్నారు, అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల శనివారం కోడంగల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ పార్టీ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ సభ్యుడి నుండి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని గుర్తు చేశారు, పేద ప్రజల కోసం కార్మికులు, కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు నల్గొండ ఎంపీగా కొనసాగారని, అనేక సమస్యలపై పార్లమెంట్ లో గళం విప్పిన మహనీయుడు అని అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి తుది శ్వాస ఉన్నంత వరకు పేద ప్రజల కోసం పోరాడిన మహనీయుడన్నారు, సీపీఐ ఒక మహనీయుని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. చనిపోయిన కూడా సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయాన్ని గాంధీ ఆసుపత్రికి దానం చేసి తన శరీరం కూడా విద్యార్థులకు ఉపయోగపడేందుకు ఇవ్వడం చాలా గొప్ప విషయం అన్నారు, ఈ కార్యక్రమంలో సావిత్రమ్మ హకీమ్.లాలయ్య. హఫీజ్ షాకీర్.అంజమ్మ. ఆశమ్మ. అశోక్. నర్సిములు. భీములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చిన్నారి పుట్టినరోజు వేడుకలు

**ప్రజా జ్యోతి మోమిన్ పేట్**



మోమిన్ పేట్ ఆగస్టు 23 (ప్రజా జ్యోతి) మండలం లో గల కేసారం గ్రామానికి చెందిన దప్పు సరిత సుకుమార్ దంపతుల కూతురు పుట్టినరోజు వేడుకలను ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు విద్యార్థులకు పండ్లు చాక్లెట్స్ పంపించేశారు. పాపకు విద్యార్థులు , ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయురాలు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం అభినందనీయమని విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి వేడుకలను చేయడం ప్రభుత్వ పాఠశాలకు గుర్తింపు లభిస్తుందని ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలు మేలు అని ప్రైవేట్ పాఠశాలలో డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ .. పుట్టినరోజు వేడుకలకు పాఠశాల లో జరుపుకోవడానికి సహకరించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మేఘమాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ నిర్మల విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది




# ఎన్టీఆర్ నగర్ కాలనీలో పాదయాత్ర చేసిన
# కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి) : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ చాలిస్ మకాన్ కాలనీ లో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా శనివారం కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లో డ్రైనేజీ నుండి నీరు పొంగి రోడ్లపై ప్రవహిస్తూ సమస్యగా ఉందని అన్నారు. వరద నీరును వెంటనే క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని జల మండలి అధికారులకు సూచించారు. నివాసాలు పెరగడంతో గతంలో నిర్మించిన చిన్న డ్రైనేజీ లైన్ నిత్యం నిండిపోయి సమస్య ఏర్పడుతుంది కాబట్టి పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మాణం కొరకు ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని అధికారులకు తెలియచేసారు. పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మిస్తే వరద నీరు రోడ్లపైకి లేదా ఇండ్లలోకి చేరకుండా ఉంటూ, డ్రైనేజీ పొంగే సమస్యకు శాశ్వత పరిష్కారం అవ్వుతుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీలలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జిహెచ్ఎంసి, మాన్ సున్, హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, మల్లేష్, ప్రభాకర్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, మల్లేష్, మధులత, నస్రీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ కమిటీ ఎన్నిక,



ధారూర్ ఆగస్ట్ 23(ప్రజా జ్యోతి ) శనివారం ధారూర్ మండల కేంద్రంలో హిందూ ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. హిందూ ఉత్సాహ కమిటీ అధ్యక్షులుగా లింగంపల్లి అశోక్,ప్రధాన కార్యదర్శిగా గోవిందరాజ్ గౌడ్, ను ఎన్నుకున్నారు. కమిటీ 23 మంది తో కొనసాగనుంది. మిగిలిన సభ్యులు కమిటీకి సలహాదారులుగా గ్రామ పెద్దలుగా వ్యవహరించనున్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యా వెంకట్‌ను ప్రమర్శించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి) : సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కూకట్‌పల్లి రాందేవ్ రావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలియగానే శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి హాస్పిటల్ కి వెళ్లి విద్యా వెంకట్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుతం జరుగుతున్న చికిత్స విధానం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలను వినియోగించి, మెరుగైన వైద్యం అందించి వెంకట్ త్వరగా కోలుకునే విధంగా చూడాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోజ్, నాయకులు పురెందర్ రెడ్డి, ఆనంద్, పాత్రికేయ మిత్రులు రాహుల్, హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన ఇండస్ వ్యాలీ విద్యార్థులు






కొడంగల్ ఆగస్టు 23 ప్రజా జ్యోతి న్యూస్ :ఇండస్ వ్యాలీ పాఠశాల విద్యార్థులకు మిషన్ భగీరథ నీటి శుద్ధి అంశంపై అవగాహన కలిగించడం జరిగిందని ఇండస్ వ్యాలీ పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూరు రాజేందర్ రెడ్డి అన్నారు, కొడంగల్ పట్టణంలో గల మిషన్ భగీరథ నీటి శు ద్ధి కేంద్రాన్ని శనివారం విద్యార్థులు సందర్శించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఫ్లోరైడ్, ఐరన్ వంటి ఖనిజాల సాంద్రత ఎక్కువగా ఉన్న నీటిని త్రాగడం వల్ల రకరకాల వ్యాధులు సంక్రమిస్తాయని, కావున శుద్ధి చేసిన నీటిని త్రాగటం ద్వారా జీవన ప్రమాణాలను పెంచుకోవచ్చు అన్నారు, తెలంగాణలో ప్రధానంగా కృష్ణ, గోదావరి నదులు ప్రవహిస్తున్నాయని, ఆ నీటిని మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసి, గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారని విద్యార్థులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డిఇఇ శశాంక్ మిశ్రా. ఏఈలు హర్షిత్ రెడ్డి. సాయినాథ్ రెడ్డి. ఉపాధ్యాయ బృందం. విద్యార్థులు పాల్గొన్నారు.

## దిల్ ఖుష్ నగర్ బస్తీకి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల బస్ డిపో దగ్గర ధర్నా




**సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్**

బాలానగర్, ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్ ఖుష్ నగర్ ప్రజలకు రాకపోకలు సాగించేందుకు ఎలాంటి సౌకర్యం లేదని బస్తీ వాసులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల బస్ డిపో ముందు భారతీ కమ్యూనిస్టు పీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత 20 సంవత్సరాలుగా దిల్ ఖుష్ నగర్ కు వస్తున్న ఆర్టీసీ బస్సు సీసీ రోడ్ల పనుల నిర్మాణం నెపంతో ఆర్టీసీ బస్సు సౌకర్యాలను నిలిపివేశారని, బస్తీలో ప్రస్తుతం సీసీ రోడ్ల పూర్తి చేసి సంవత్సర కాలం గడుస్తున్నా బస్తీకి మాత్రం ఆర్టీసీ బస్సు పునరుద్ధరించడంలో జీడిమెట్ల బస్ డిపో మేనేజర్ వైఫల్యం ఉందన్నారు. ఈ మేరకు బస్తీ ప్రజల సౌకర్యం కోసం జీడిమెట్ల బస్ డిపో మేనేజర్ బస్తీ వాసుల ప్రజలను దృష్టిలో ఉంచు కుని స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దిల్ ఖుష్ నగర్ ప్రజానీకాన్ని మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ హెచ్చరించారు. గతంలో కూడా పోరాటం చేసి బస్సు సౌకర్యం కల్పించు కున్నామని, మరో పోరాటం చేసిన దిల్ ఖుష్ నగర్ కు బస్సు సౌకర్యం కల్పించే వరకు సీపీఎం పార్టీగా పోరాటాలు చేస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ సభ్యురాలు ఎ. విజయ, మాధవీ లత, నూర్జాన్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయుహెచ్ ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా సన్నీ ఇమన్యుయేల్ నియామకం

**అభినందించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**



కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని జేఎన్టీయుహెచ్ కు కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ఎస్ యుఐ యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా నూతనంగా నియమితులైన సన్నీ ఇమన్యుయేల్ టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ను మూసాపేట్ లోని హేమ దుర్గా భవాని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సన్నీ వారి బృందాన్ని బండి రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జేఎన్టీయుహెచ్ జేపీసీ స్టేట్ ప్రెసిడెంట్ బాలానగర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్యం విక్రాంత్, శ్రీకాంత్, రాంచరణ్, ఉదయ్ తివారి, శశి ప్రీతం, సలీం, భార్గవ్, అభిషేక్, సృజన్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్పీకర్ మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి







**మహేశ్వరం, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రఖ్యాత బాలాపూర్ వినాయకుని దర్శనానికి బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కె శ్రీనివాస్, తూళ్ళ నరహరి గౌడ్, టేకుల దయాకర్ రెడ్డి, వంగేటి రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్,ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల కోసం ఫీజు దీక్ష



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 23(ప్రజా జ్యోతి)** విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ ఆధ్వర్యంలోస్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఫీజు దీక్ష చేపట్టామని ఆయన అన్నారు దీక్ష మధ్యలో ఉండగా హయత్ నగర్ పోలీసులు అరెస్టు చేసి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ తరలించారని అన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నా విద్యార్థుల సమస్యలు గాలికొదిలేశారని ఆయన అన్నారు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఊసే ఎత్తడం లేదని విద్యార్థుల గోడు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8753 కోట్ల రూపాయలు విడుదల చేయాలని అన్నారు లేని యెడల ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హరీష్, సూర్య,పాప, ప్రణయ్,వంశీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే

# చర్యలు తప్పవు

**హెచ్చరించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

**అధిక రుసుము అడిగితే 1100 కాల్ సెంటర్ ను సంప్రదించాలి**





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 23(ప్రజా జ్యోతి):** మీసేవ కేంద్రాల నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మీసేవ కేంద్రాల నిర్వహణ, వివిధ సేవలకు నిర్ధారించిన రుసుము తదితర అంశాలపై మీసేవ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... మీసేవ కేంద్రాల్లో రసీదు పై చూపబడిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, నిర్వాహకులు ఇలాంటి వాటికి పాల్పడితే మీసేవ కేంద్రం గుర్తింపును రద్దు చేయడం జరుగుతుందన్నారు. మీసేవ కేంద్రాలు వ్యాపార పరంగా కాకుండా సేవా దృక్పథంతో పనిచేయాలని ఆయన తెలిపారు. మీ సేవ కేంద్రాలను ప్రభుత్వ సెలవుల్లో కాకుండా పని దినాల్లో తప్పనిసరిగా సమయానుసారంగా ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండాలని మీసేవ నిర్వాహకులకు ఆయన సూచించారు. ప్రభుత్వం సూచించిన సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్, రేషన్ కార్డు, ఆన్లైన్ చెల్లింపులు తదితర అంశాలకు సంబంధించి ప్రభుత్వం సూచించిన రుసుమును మాత్రమే వసూలు చేయాలని ఆయన తెలిపారు. నిర్ధారించిన రుసుము కంటే అధిక రుసుము చెల్లించకూడదు అనే బోర్డులు కూడా ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజలతో తప్పుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా ఉంటూ వారికి సేవలు అందించాలని ఆయన తెలిపారు. మీసేవ కేంద్రాలు అనుమతి పొందిన ప్రాంతాల్లోనే నిర్వహించాలని, వేరే ప్రాంతానికి మార్చే క్రమంలో ముందుగానే జిల్లా యంత్రాంగం నుండి అనుమతి పొందాలని ఆయన సూచించారు. మీసేవ ఆపరేటర్ లాగిన్ ను అనుమతి పొందిన వ్యక్తి మాత్రమే బాధ్యులని, ఇట్టి విషయంలో ఏదేని లోపం జరిగితే అపరాధ రుసుముతో పాటు మీసేవ కేంద్రాన్ని నిలిపివేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మీసేవ, ఆధార్ కేంద్రాల వద్ద ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా రుసుము పట్టికల ఫ్లెక్సీలను ప్రదర్శింపచేయాలని నిర్వాహకులను అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆదేశించారు. ఆధార్ కార్డు లో ఏవైనా మార్పులు చేర్పులు చేసుకోవాలంటే ప్రజలకు అర్థమయ్యే విధంగా మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అనే భరోసా కల్పించాలని ఆయన సూచించారు. అదేవిధంగా క్రింది స్థాయిలో మార్పులు చేర్పులకు సాధ్యం కాకుంటే ప్రధాన కార్యాలయం చిరునామాను సూచించాలని ఆయన తెలిపారు. మీసేవ నిర్వాహకులు రసీదు పై చూపబడిన రుసుము కంటే అధికంగా రుసుము అడిగినట్లయితే ఏదేని పరిష్కారం కోసం 1100 కాల్ సెంటర్ ను సంప్రదించాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ప్రజలకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఈ-జిల్లా మేనేజర్ మహమూద్ పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)** సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, నల్లగొండ జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణాన్ని చింతిస్తూ సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేజ్ 3 భూ పోరాట కేంద్రంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భూ పోరాట కమిటీ అధ్యక్షులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, భూ పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డిలు విచ్చేసి అయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అర్పించారు.ఈ సందర్భంగా అందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి తన జీవిత కాలం అంత కూడా పేద ప్రజల కోసమే కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో దేశ చరిత్రలో నిలిచిపోయే పోరాటాలు చేశారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు గర్వించదగ్గ వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మధ్యలో సురవరం సుధాకర్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం రావటం లో సురవరం సుధాకర్ రెడ్డి కృషి మరువలేనిదని అన్నారు.ఆయన జీవిత చరిత్ర ని పాఠ్య పుస్తకాల్లో చేర్చి నేటి యువతకు అయన గురించి తెలియ జేయాలనీ అన్నారు. అనంతరం ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకి అతీతంగా ప్రతి ఒక్కరు సురవరం గొప్పతనం గురించి కొనియాడు తున్నారని అంత గొప్ప జీవితం బ్రతకటం అనేది కేవలం కమ్యూనిస్టులకే సాధ్యం అవుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు,అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, ఆమనగంటి వెంకన్న,మండల, మండల సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహా మరియు,వట్టి నవనీత, కాటి అరుణ, దాసరి ప్రసాద్, యేశాలి నర్సింహా, డోల రాములు, పుల్లయ్య, ఆవులయాదగిరి,సైదులు,రమేష్ నాయక్,రాములు, నిరంజన్, గోపి,సుధాకర్,కారంపొడి, అశోక్ క్రాంతి, ప్రియా, అన్నపూర్ణ, నీలా,నర్సింహా,వీరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కూలడానికి సిద్ధంగా ఉన్న అంగన్వాడి భవనం

**సుల్తాన్పూర్ అంగన్వాడి అధికారుల నిర్లక్ష్యానికి బలవుతున్న**

**చిన్నారులు గర్భిణీలు**

**అంగన్వాడి భవనం కూలిపోతే దానికి బాధ్యత ఎవరిది?**

**ప్రత్యక్షంగా వెళ్లి పరిస్థితిని సమీక్షించిన**

**సీడీపీఓ రేణుక, సూపర్వైజర్ అనిత**







**మహేశ్వరం, ఆగస్టు 23,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామంలో అంగన్వాడి భవనం శిథిలావస్థలో ఉండి, అక్కడ చదువుతున్న చిన్నారులు ప్రతిరోజు ప్రమాదంలో బలవుతున్నారు. రెండు సంవత్సరాలుగా ఈ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు అవసరమైన వైద్య సేవలు అందించని అధికారుల నిర్లక్ష్యం ఏమిటి? ప్రాణాలకే ముప్పు ఉన్న ఈ పరిస్థితిని ఇప్పటివరకు ఎందుకు పట్టించుకోలేదు? అని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్థుల పునరావృత ఫిర్యాదులు పట్టించుకోని అధికారులు, మీడియా ద్వారా సమస్య బయటపడిన తర్వాతే కదలిక చూపించడం సిగ్గుచేటు అంగన్వాడి భవనం కూలిపోతే దానికి బాధ్యత ఎవరిది? ఈ నిర్లక్ష్యానికి బలయ్యే చిన్నారుల ప్రాణాలు? వారి ప్రాణాలకు విలువ లేదా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. బాలాపూర్ మండల మెడికల్ ఆఫీసర్ నిర్లక్ష్యం కూడా గ్రామస్థుల ఆవేదనకు కారణమైంది. గ్రామంలో రెండు సంవత్సరాలుగా వైద్య సేవలు అందకపోవడం, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యంపై ఎలాంటి శ్రద్ధ చూపకపోవడం తీవ్ర నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్య రక్షణ బాధ్యత వహించాల్సిన వైద్యాధికారి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల గ్రామస్థులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్థుల ఆవేదనను గమనించి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి సమస్యను ఘాటుగా లేవనెత్తడంతో సీడీపీఓ రేణుక, సూపర్వైజర్ అనిత ప్రత్యక్షంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. తాత్కాలికంగా అంగన్వాడిని ప్రైవేటు భవనంలో తరలించనున్నట్లు హామీ ఇవ్వడం, నర్సు మరియు ఆశా వర్కర్ను పంపడం వంటి చర్యలు ఇప్పుడైనా ప్రారంభమవడం ఆలస్యంగా అయినా సరైన దిశలో అడుగే అయినా, ఈ నిర్లక్ష్యానికి కారణమైన అధికారులపై, ముఖ్యంగా బాలాపూర్ మండల్ మెడికల్ ఆఫీసర్పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారితో మాట్లాడడం జరిగింది అతి త్వరలో భవన నిర్మాణం మరమ్మత్తులు కానీ నూతన భవన నిర్మాణం గురించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరగా సమస్యను తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది.పిల్లల ప్రాణాలు పోతే బాధ్యులు ఎవరు అని సుల్తాన్పూర్ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సుల్తాన్పూర్ మాజీ సర్పంచ్ బుర్ర జగన్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ వరికుప్పల యాదయ్య, సహకార బ్యాంక్ డైరెక్టర్ ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం మురళీధర్ రెడ్డి, ఎన్ను యాదిరెడ్డి, వరికుప్పల కిరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం, ఆగస్టు 23,(ప్రజా జ్యోతి)** తెలంగాణా రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చొరవతో హర్షగూడ గ్రామానికి చెందిన వద్యా కౌసల్య (కంసా)కి రూ 20,500/- ,కొర్ర సురేష్ గారికి రూ 60,000/- పాత్లవత్ అరుణ్ కుమార్ గారికి 14,500 సి ఎం రిలీఫ్ రావడం జరిగింది. లబ్ధిదారులకు సబిత ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మాజీ కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్, హర్షగూడ గ్రామ మాజీ వార్డ్ సభ్యులు జరుపుల రాజు నాయక్,జటావత్ అజయ్ నాయక్ సభావాత్ సంతోష్ (బిచ్చు) నాయక్ పాల్గొన్నారు.

## డిఆర్ఓ కి ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం

**జిల్లా జెఎసి చైర్మన్ విక్రమ్ కుమార్, ఎం బి కృష్ణ యాదవ్**



**శేరిలింగంపల్లి,ఆగస్ట్ 23 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టరేట్ లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ హైదరాబాద్ జిల్లా శాఖ టీజిఈ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై మెమొరండం జిల్లా డిఆర్ఓ కి సమర్పించిన హైదరాబాద్ జిల్లా జేఏసీ చైర్మన్ విక్రమ్ కుమార్. కన్వీనర్.ఎం బి కృష్ణ యాదవ్.టీఎన్జీవో కార్యదర్శి కే శ్రీనివాస్.టీజీవో కార్యదర్శి ఏమే ఖాదర్.కేంద్ర సంఘ నాయకులు.కోటాజి. హైదరాబాద్ జెసి నాయకులు.నర్సింగరావు ముదిరాజ్. ఆశన్న. శ్రీరాములు రాజేందర్.రమణ వెంకటరమణారెడ్డి. డాక్టర్ రవి కుమార్. బీసీ వెల్ఫేర్. నర్సింలు.రిటైర్డ్ ఎంప్లాయిస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఇందర్ కుమార్ సింగ్.ఉద్యోగుల జంగు సైరన్ మోగించిన హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ విక్రమ్ కుమార్.కన్వీనర్ ఎంబి కృష్ణ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

# 30 నుంచి హైదరాబాద్ శిల్పకళ వేదికలో మాగ్నమ్ ఓపస్ప్లే హమారే రామ్

**హైదరాబాద్, ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ థియేటర్ సంస్థ ఫెలిసిటీ థియేటర్ గర్వంగా 'హమారే రామ్'ను ప్రదర్శిస్తుందని ఫెలిసిటీ థియేటర్ నిర్మాత రాహుల్ భుచర్ తెలిపారు. ఇది పురాణ నిష్పత్తిలో థియేట్రికల్ కోలాహలం అని, గౌరవ్ భార్ద్వాజ్ దర్శకత్వం వహించిన ఈ మాగ్నమ్ ఓపస్ రామాయణం నుండి అపూర్వమైన దృశ్యాలను ప్రదర్శిస్తుందన్నారు. ఇంతకు ముందు ఎప్పుడూ వేదికపై చిత్రీకరించలేదని, ప్రముఖ బాలీవుడ్ లుమినరీ అషూటోష్ రావన్ రావన్, ప్రశంసలు పొందిన నటుడు రాహుల్ ఆర్ భువర్ లార్డ్ రామ్, లార్డ్ హనుమాన్ పాత్రలో డానిష్ అక్తర్, లార్డ్ శివునిగా తారూన్ ఖన్నా, మాటా సీటాగా హార్లీన్ కౌర్ రేఖి, సురీ దేవాగా కరణ్ శర్మ, సెలబ్రిటీ నటులు ఇందులో భాగం అయ్యారన్నారు. భారతదేశం అంతటా నగరాల్లో పూర్తి ప్రదర్శనలు, థియేట్రికల్ హుమారే రామ్ ను ఆదరించినట్టు చెప్పారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఆగస్టు 30, 31 తేదీలలో ప్రదర్శించనున్నట్టు చెప్పారు.



శ్రవణ అనుభవాన్ని పెంచుకున్న ప్లేబ్యాక్ మాస్ట్రోస్ కైలాష్ ఖేర్, శంకర్ మహాదేవన్ మరియు సోను నిగమ్ 'హమారే రామ్' కోసం ప్రత్యేకంగా వారి స్వరాలను అసలు కంపోజిషన్ స్క్రాప్టెడ్కు అందిస్తారన్నారు. ఈ గొప్ప థియేట్రికల్ అనుభవం అసాధారణమైన ప్రదర్శనలు, శక్తివంతమైన సంభాషణలు, ఆత్మ-కదిలించే సంగీతం, శక్తివంతమైన కొరియోగ్రఫీ, సున్నితమైన దుస్తులు, అత్యాధునిక లైట్లు లాంటి ఫీచర్లతో వస్తుందన్నారు. 'హమారే రామ్' రామాయణం నుండి చెప్పలేని కథలను ప్రత్యేకంగా వెల్లడించిందన్నారు. ఈ స్మారక ఉత్పత్తి వేదికపై రామాయణం యొక్క అన్టోల్డ్ అధ్యాయాలను విప్పుతుందని, లైట్లు, నేపథ్య స్కోర్లు, నేతృత్వంలోని బ్యాక్డ్రాప్లు, ఉత్కంఠభరితమైన వైమానిక చర్యలు, హైటెక్ విఎఫ్ఎక్స్ మ్యాజిక్ 'హమారే రామ్' సొంతమని, కేవలం వినోదం మాత్రమే కాదని, ఇది సాంస్కృతిక వేడుక, మరపురాని అనుభవాన్ని సృష్టించడానికి చరిత్ర, సంస్కృతిని సజావుగా మిళితం చేస్తుందని వివరించారు.

# సీసీ రోడ్డు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 23(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని ఆకాశ్ లేఔట్ లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించి శంకు స్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామీర్ పెట్ ప్రకాష్ రావు, రేవంత్ రెడ్డి, బ్రహ్మ రెడ్డి, హరి వర్ధన్, కాలనీవాసులు అజిత్ రామారావు, రామకృష్ణ, సత్య వంశీకృష్ణ, సుబ్బారెడ్డి, వెంకట్ రెడ్డి, మణిద్వీప్, వెంకట్, సంజీవరెడ్డి, అంజాద్, నర్సింగరావు, ఆదిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# పొలాల అమవాస్య విశిష్టమైన పండగ

**బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్...**



**సికింద్రాబాద్ ఆగష్టు 23 (ప్రజా జ్యోతి)** శ్రావణమాసం నెలలో వచ్చే పొలాల అమావాస్య ఎంతో విశిష్టమైందని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే కరుణ కటాక్షాలు కురిపిస్తుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీదేవి నల్లపోచమ్మ,జయానగర్ చౌరస్తాలోని నల్లపోచమ్మ, చిన్నతోకట్టలోని కట్టమైసమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ప్రారంభించి పాల్గొన్నారు. పొలాల అమావాస్య రోజు అమ్మవారిని కొలిస్తే తమ పిల్లలకు అపమృత్యువు కలుగుతుందనే ప్రజల నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్,హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాటీయా,మారుతీ గౌడ్,అజిత్,ప్రేమ్ ముదిరాజ్,పుట్టినర్సింహ,రామారావు,నరేందర్,రాము గౌడ్,శశిధర్ గౌడ్,క్రాంతి,విట్టల్ రావు,విజయలక్ష్మి, సాయి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమస్యల పరిష్కారం కొరకు పాదయాత్ర చేసిన కొండపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమనగర్ బి బ్లాక్ లో దృష్టికి వచ్చిన పలు సమస్యల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులతో కలిసి పర్యటించిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్. ప్రేమ్ నగర్ బి బ్లాకు కాలనీ వాసులు కాలనీలో గల అంతర్గత డ్రైనేజీ,ఓపెన్ నాలా వంటి పలు సమస్యల పరిష్కారం కొరకు కార్పొరేట్ హమీద్ పటేల్ ని నిన్నటి రోజున కలవడం జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, బస్తీ వాసులు, సీనియర్ నాయకులతో కలిసి శనివారం కార్పొరేటర్ హమీద్ పటేల్ పర్యటించి బస్తీలో నెలకొన్న పలు సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తిలో కొన్ని చోట్ల ఓపెన్ నాలాలో పేరుకుపోయిన చెత్తను, మట్టిని నూతన సాంకేతిక మేషనరీనీ ఉపయోగించి క్లియర్ చెయ్యాలని అధికారులకు సూచించారు. పోచమ్మ గుడి వెనుక నూతన డ్రైన్ బాక్స్ నిర్మాణ పనులకు ప్రతి పాదనలు తయారు చేసి,వెంటనే పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులను కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆదేశించారు. అలాగే కొన్ని వీధుల్లో ఉన్న పాత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మార్చి నూతన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చెయ్యాలని సంబంధిత హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించటం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో పేరుకుపోయిన మట్టి,చెత్తను సిల్ట్ మెషిన్ సహాయంతో క్లియర్ చేసి ,వెంటనే ఆ యొక్క మట్టినీ ఎత్తి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ నగర్ బీ బ్లాకు బస్తీ వాసులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కార్పొరేటర్ హమీద్ పటేల్ కి, అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగపు అధికారులు ఈఈ కే. శిరీష, డీఈ ఆనంద్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, హెచ్ఎం డబ్ల్యు.ఎస్ వాటర్ మేనేజర్ సందీప్,

ఇంచార్జి శ్రీకాంత్,సీనియర్ నాయకులు యన్.రూప రెడ్డి,డా.రమేష్,గొల్లెం యాదగిరి ,గిరిగౌడ్,వెంకటేష్,

వెంకట్ రెడ్డి, సత్తిబాబు,మల్లేష్ సంపత్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంటలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి

**కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ వాల్మీకి నగర్ లో ఉన్న కొలను మహిళలు బతుకమ్మను వేసేందుకు వీలుగా అభివృద్ధి కొరకు శనివారం జీహెచ్ఎంసీ ఏఈ రాధాకృష్ణ, స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో స్థానికుల వినతి మేరకు బతుకమ్మ కుంటను మహిళలు బతుకమ్మలు వేయడానికి మూడు వైపులా మెట్లని ఏర్పాటు చేసి సుందరి కరించాలని స్థానికులు, మహిళలు కార్పొరేటర్ సతీష్ గౌడ్ ను కోరారు. అందుకు వెంటనే స్పందించిన కార్పొరేటర్ అక్కడే ఉన్న జీహెచ్ఎంసీ ఏఈ రాధాకృష్ణను అంచనాలు తయారు చేయమని ఆదేశించారు. అదేవిధంగా రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టాలని స్థానికులు కోరడంతో అతి త్వరలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా బతుకమ్మ రోడ్డులో పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టి సమీపంలోని నాలా వద్ద మహిళలు, చిన్నారులపై భద్రతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ నర్సింగ్ రావు ముదిరాజ్, వరహస్వామి, డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, రాము ముదిరాజ్, రాజ్ కుమార్, చందు, మల్లికార్జున్, నాగరాజ్, ప్రవీణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి

**రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**కేశంపేట ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యకర్తలతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సమావేశం అయ్యారు ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికులాగా పనిచేయాలని కోరారు మండలంలోని అన్ని గ్రామాలలోని కార్యకర్తలు బిజెపి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు అదే విధంగా నేను మీకు ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తి ఉంది కనుక ప్రజలు నిరాశకు గురయ్యారు ప్రతి కార్యకర్త సైనికుని లాగా పనిచేసి జెడ్పిటిసి లను ఎంపీటీసీలను గెలిపించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఓ బి సి మోర్చా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ మండల కన్వీనర్ కంచుకోట మహేష్ మండల ప్రధాన కార్యదర్శి కల్వకోల్ తిరుపతి మండల ఉపాధ్యక్షులు చౌడం శ్రీనివాస్ యువ మోర్చా అధికార ప్రతినిధి మల్తుకర్ శివాజీ నిర్ధవెల్లి శక్తి కేంద్రం ఇన్చార్జి ఆకుల గోపాల్ సీనియర్ నాయకులు దాసరి యాదయ్య వేణు మహేష్ పాల్గొన్నారు

# ప్రత్యేక తెలంగాణ పోరాట యోధుడు ప్రొఫెసర్ కోదండరాం



**అబ్దుల్లా పూర్ మెట్టు ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ కన్వీనర్ గా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం నిర్విరామంగా ఉద్యమించిన ఉద్యమ వీరుడు ప్రొఫెసర్ కోదండరాం నేడు అంబేద్కర్ సూర్యుడు పురస్కారం స్వీకరిస్తున్న సందర్భంగా డాక్టర్ ఎన్. గోపాల్ రాథోడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం ప్రత్యేక సంచికను అందజేశారు. ప్రొఫెసర్ కోదండరామ్ గా పిలువబడే ముద్దసాని కోదండరాం రెడ్డి ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాలలో జనార్దన్ రెడ్డి వెంకటమ్మ అనే దంపతులకు రైతు కుటుంబంలో 1959 సెప్టెంబర్ 5 నాడు జన్మించారన్నారు. ఆయన పుట్టినరోజు సాక్షాత్తు ఉపాధ్యాయ దినోత్సవం కావడం గమనార్హం, వరంగల్ ప్రభుత్వ కళాశాల డిగ్రీ పూర్తి చేసిన తర్వాత 1976లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పొలిటికల్ సైన్స్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 1980లో ఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం లో రాజకీయ శాస్త్రంలో ఏం ఫీల్ పూర్తి చేశారు, అనంతరం ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. 1980లో పౌర హక్కుల కార్యకర్త గా చేరి పూర్తి సమయం పౌర హక్కుల ఉద్యమంలో కొనసాగారు. హక్కుల ఉద్యమాలు ప్రజా చైతన్యాన్ని వెల్లివిరుస్తున్న ఆ కాలంలోనే ఆయన ప్రత్యేక తెలంగాణ కోసం పిడికిలి బిగించారు. 1996 నుండి ఆయన తెలంగాణ సమస్యపై అనేకంగా సెమినార్లు నిర్వహించారు. 2001లో కే చంద్రశేఖర రావు( కెసిఆర్) తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించినప్పుడు రాజకీయ ఉద్యమ కేంద్ర బిందువుగా మారారు. ఆ రకంగా కేసీఆర్ యొక్క ముఖ్య సలహాదారుల్లో ఆయన ఒకరుగా నిలిచిపోయారు. ప్రొఫెసర్ జయశంకర్ స్థాపించిన తెలంగాణ విద్యావంతుల వేదిక కి 2004లో రాష్ట్ర అధ్యక్షుడిగా కోదండరాం ఎన్నికై ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి బలమైన పునాదిని నిర్మించారు. టీ జాక్ స్థాపించబడి కోదండరామ్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. టీ జాక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మిలియన్ మార్చ్, సాగరహారం సడక్ బందులను విజయవంతం చేయడం ద్వారా 2014 జూన్ 2 నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ఆయన తీవ్రంగా విమర్శించారు. దీంతో ఆయనను కెసిఆర్ ప్రక్కన పెట్టారు. 2018లో తెలంగాణ జన సమితి అనే రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు ఆయన మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు రావడం మూలంగా గవర్నర్ కోటాలో 2024 జనవరి 27న శాసన మండలి సభ్యుడు గా ప్రొఫెసర్ కోదండరాం ఎన్నికయ్యారు. అయితే ఆయన నీ అమ్మకాని సవాలు చేస్తూ టిఆర్ఎస్ నేతలు దాసుడు శ్రవణ్ కుర్ర సత్యనారాయణ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ఆ నియామకం పై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఇలా జరగడం ఒకరకంగా ఆయన రాజకీయ జీవితాన్ని గందరగోళంలో పడేసినట్లుగా భావించవచ్చు. ఈ రకంగా ఆయన ఉద్యమించిన పోరాటాలు ప్రజా పోరాటాల చరిత్రలో సమున్నతంగా నిలిచిపోయాయి. ఇంతటి సుదీర్ఘ ప్రజా పోరాట నేపథ్యం ఉన్న ప్రొఫెసర్ కోదండరాం ఇకనైనా రాజకీయాలకు అతీతంగా తిరిగి ప్రజా గొంతుకగా ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని డాక్టర్ ఎన్.రాజ గోపాల్ రాథోడ్ అన్నారు.

# మున్సిపల్ ఆఫీస్ పక్కనే ఉన్న ఈ కంపు కనిపించడం లేదా

## 100 రోజుల ప్రణాళిక అంటే ఇదేనా...?

## బడంగ్ పేట మున్సిపల్ లో పడకేసిన పారిశుధ్యం

## వెంటనే చెత్తాచెదారం తొలగించి పరిశుభ్రం చేయాలి





**మహేశ్వరం, ఆగస్టు 23,(ప్రజా జ్యోతి).**
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్ పేట మున్సిపల్ కార్యాలయం పక్కనే ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా చెత్తాచెదారం తో దుర్వాసన పందుల కొన్ని వాసనగా ఉన్న మున్సిపల్ సిబ్బందికి ఈ కంపు కనిపించడం లేదా అని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎదురుగా ఇంటర్నేషనల్ స్కూలు ఉంది ఈ వాసనకు విద్యార్థులు ఇబ్బంది పడుతున్న మున్సిపల్ కార్యాలయానికి కుత వేటు దూరంలో పక్కనే ఉన్న మరి మున్సిపల్ సిబ్బందికి అధికారులకు ఇది కనిపించడం లేదా అర్థం కావడం లేదు కానీ దుర్వాసనతో వచ్చిపోయే వాహనదారులు అక్కడ ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకపోవడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు 100 రోజుల ప్రణాళికలో చెత్త కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. వందరోజుల ప్రణాళిక అంటే ఇదేనా అనే స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే చెత్తాచెదారం తొలగించి పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారులను సిబ్బందిని కోరుతున్నారు. చెత్తా చెదారం అలాగే ఉంటే దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడతారని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# నూతన కమిషనర్ ను కలిసిన నాయకులు



**ఘట్ కేసర్. ఆగస్టు 23(ప్రజా జ్యోతి )** ఘట్ కేసర్ మున్సిపల్ నూతన కమిషనర్ గా పదవీ భాద్యతలు చేపట్టిన కే నిత్యానంద్ ను వివిధ వార్డు సభ్యులు, మాజీ కార్పొటర్లు నాయకులు కలిసి శాలువాతో సన్మానం చేశారు, ఈ సందర్బంగా కమిషనర్ నిత్యానంద్ మీడియా తో మాట్లాడారు, నూతన కమీషనర్ గా పదవి భాద్యతలు చేపట్టిన నేను అందరితో కలిసి మెలిసి పని చేస్తానని, కాలనీ ల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుమతి లేని కట్టడాల పై చర్యలు తీసుకుంటామని, ప్రతీ ఒక్కరు సహకరించవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, తమను కలిసేందుకు వచ్చిన నాయకుల కు మీడియా కు పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు, మేనేజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు,

# అనుమతులు లేకుండా డీజేలు ఏర్పాటు చేయవద్దు

## సిఐ నందీశ్వర్ రెడ్డి

## డిజె సౌండ్ లతో ప్రజల్ని ఇబ్బందులకు గురి చేయొద్దు




**యాచారం, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** గణేష్ నవరాత్రుల ఉత్సవాల నేపథ్యంలో గ్రామాల్లోని డీజే నిర్వాహకులతో సిఐ నందీశ్వర్ రెడ్డి శనివారం పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించి డీజేల నిర్వహణపై నిర్వాహకులకు దిశా నిర్దేశం చేశారు. మండపాల వద్ద అనుమతులు లేనిదే డీజేలు ఆపరేటింగ్ చెయ్యొద్దన్నారు. ఆపరేటింగ్ కోసం ముందస్తు అనుమతి పొందాలని సూచించారు. మితిమీరిన సౌండ్స్ తో ప్రజలకు ఇబ్బందులు కలిగించ వద్దన్నారు. నిర్ణీత వ్యవధిలోనే సౌండ్ సిస్టంలను ఆపరేట్ చేయాలని ఆదేశించారు. అనుమతి లేని డీజే లను సీజ్ చేసి ఆపరేటర్లపై ఓనర్లపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. డీజేల విషయంలో నిబంధనలు పాటించాలన్నారు. పోలీసులు గణేష్ మండపాలను సందర్శించి తరచూ తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. నిబంధనలు అనుసరించాలని అతిక్రమిస్తే పోలీసు శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

# విశ్వకర్మల భిక్షాటన



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి  విశ్వకర్మల భిక్షాటనలో భాగంగా సాగర్ రింగ్ రోడ్డు నుండి శ్రీకాంతాచారి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాల వరకు ఎల్బీనగర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించినారు విశ్వకర్మలు చేస్తున్నటువంటి చేతివృత్తులను ఎదిగనివ్వకుండా నిర్వీర్యం  చేస్తున్నవారు ఈ మార్వాడీలు మా విశ్వకర్మల వృత్తులను మేము కాపాడుకుంటాం అన్నారు  మార్వాడీలు పరిశ్రమలు పెట్టి నాణ్యతలేని నాసిరకం వస్తువులు మార్కెట్లోకి తీసుకువచ్చి తక్కువ ధరలకు ఇచ్చి మా వృత్తులపై దెబ్బతీస్తున్నారు అని విశ్వకర్మలు ఆవేదన వ్యక్తం చేశారు విశ్వకర్మలకి మాకంటూ ఒక చరిత్ర ఉంది ఆలయాలు ఇండ్లు వివిధ రకాల వస్తువులు అలంకరణలు మా చేతివృత్తులు అందాన్ని ఆనందాన్ని తీసుకువస్తాయని అని అన్నారు మేము ఎవరిని ఇక్కడి నుంచి వెళ్లిపొమ్మని అనటం లేదు కానీ మా వృత్తులపై కడుపు కొట్టొద్దు అని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మొక్క రోజు పరిపూర్ణాచారి  నారోజు జగ్జీవన్ చారి వెంకటాచారి మొక్క రోజు యోగేంద్ర చారి కాసోజు మహేష్ చారి సువర్ణ చారి ప్రభాకర్ చారి శ్రీనివాసచారి జలంధర్ చారి శ్రీను చారి తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులకు వైన్స్ బార్‌లలో రిజర్వేషన్ కల్పించాలి

**ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరికిరణ్ కు విన్నపం**

**కమిషనర్ ను కలసిన విహెచ్పిఎస్ నాయకులు**

**రిజర్వేషన్లతో  కొందరికైనా ఉపాధి లభిస్తుంది**



యాచారం, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి): ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక సతమతమవుతున్న వికలాంగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని విహెచ్పిఎస్ నాయకులు విన్నవించారు. వికలాంగులకు వైన్స్ బార్ లలో 5 శాతం  ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ శనివారం విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్ ను కలిశారు. టెండర్లతో నిమిత్తం లేకుండా వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని తద్వారా వికలాంగులకు ఉపాధి అవకాశాల మార్గం చూపాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వికలాంగుల ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక దుర్భరమైన పరిస్థితుల్లో జీవితాలు వెళ్లదీస్తు న్నారని  రిజర్వేషన్ కల్పనతో వికలాంగులకు  కొందరికైనా ఉపాధి  అవకాశాలు లభిస్తాయని విన్నవించారు. ఈ విషయమై కమిషనర్ స్పందించారని విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో విహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి,  సోషల్ మీడియా నాయకులు కందుకూరి నాగరాజు తదితరులు ఉన్నారు.

## కూకట్ పల్లి సహస్ర హత్య కేసులో

# కీలక మలుపు

**క్రికెట్ బ్యాట్ కోసం వెళ్లి సహస్రను వెంకట్ హత్య చేశాడు**

**సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి**






కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి) :కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఐదు రోజుల క్రితం జరిగిన బాలిక సహస్ర హత్య (సహస్ర మర్డర్) కేసును పోలీసులు చేదించారు. ఈ కేసులో విస్తుపోయే విషయాలు వెల్లడించారు. క్రికెట్ బ్యాట్ (క్రికెట్ బ్యాట్) ను దొంగిలించేందుకు వెళ్లి వస్తుండగా.. బాలిక చూసి అరవడంతో హత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడై నట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. ఓటీటీ ప్లాట్ ఫామ్స్ లో క్రైమ్ సీన్స్ చూసే బాలికను హత్య చేసినట్లు తేల్చారు. సహస్ర హత్య కేసులో బాలుడు సైకోలా ప్రవర్తించినట్టు అతను రాసుకున్న నోట్స్.. ప్రవర్తించిన తీరును బట్టి అర్థం అవుతుందని, పోలీసుల విచారణలో పక్కా ప్రొఫెషనల్ క్రిమినల్ గా వ్యవహరించిన బాలుడు.. హత్య చేసి ఆధారాలు మాయం చేయడం నేర్చుకున్నట్లు స్పష్టం అవుతుంది. జైలులో ఉంటూనే నేరాలు, ఘోరాలు శ్రీకాంత్ కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన పోలీసులు సంచలనం సృష్టించిన ఈ కేసుకు సంబంధించి సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇతర పోలీసు ఉన్నతాధి కారులతో కలిసి వెల్లడించారు. ఈనెల 18న ఉదయం సహస్ర హత్య జరిగిందని, ఈ కేసులో 3 రోజుల వరకు పెద్దగా క్లూస్ ఏమీ దొరకలేదని, ఎలాంటి కనిపించలేదన్నారు. పురోగతి ఈ కేసులో కొంతమందిని అనుమానితులుగా గుర్తించి ఆ దిశగా విచారణ చేపట్టగా హత్య జరిగిన రోజు, ఆ ఇంటి గోడ సమీపంలో ఓ బాలుడు తచ్చాడినట్లు పక్క ఇంట్లో ఉండే బాలుడు ఇచ్చిన సమాచారంతో ఈ కేసును లోతుగా దర్యాప్తు చేపట్టమన్నారు.

సహస్రను పక్క ఇంటిలో ఉన్న 14 ఏళ్ల బాలుడు మర్డర్ చేసినట్లు తేలిందన్నారు. సహస్ర ఇంట్లో ఉన్న క్రికెట్ బ్యాట్తో మృతురాలుతమ్ముడు, హత్యకు పాల్పడ్డ బాలుడు క్రికెట్ ఆడుకునే వారని, తనకు ఇవ్వమంటే ఇవ్వలేదని, స్ట్రోక్ బాగున్న ఆ బ్యాట్ ను ఎలాగైనా దొంగలించాలని అనుకున్నాడని తెలిపారు. ఇందుకోసం పక్కాగా ప్లాన్ చేసుకు న్నాడని, ఎలా దొంగతనం చేయాలి, ఎవరైనా చూస్తే అక్కడి నుంచి ఎలా తప్పించుకోవాలి, క్లూస్ దొరక కుండా ఏం చేయాలి అనేది నెల రోజుల క్రితమే స్క్రిప్ట్ సిద్ధం చేసుకున్నట్లు తమ విచారణలో తేలిందని సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. అనుకున్న విధంగా ఈనెల 18న ఉదయం పక్కింటిలోని ఇంట్లోకి చొరబడి బ్యాట్ దొంగతనం చేసి తీసుకుని వస్తుండగా బాలిక సహస్ర చూడడంతో తన వెంట తీసుకువెళ్లిన కత్తితో బాలికను ఇష్టం వచ్చిన విధంగా పొడిచి చంపాడు. అనంతరం అక్కడే మర్డర్ చేసిన కత్తిని కడిగేసి, టెర్రస్ గోడ దూకి తన ఇంటిలోకి వెళ్లి రక్తపు మరకలు అంటిన బట్టలను వాషింగ్ మెషిన్ లో వేశాడని, అనంతరం ఏమీ తెలియనట్టు మళ్లీ అదే ప్రాంతంలో తిరగాడని సీపీ తెలిపారు. ఓ బాలుడి ఇచ్చిన సమాచారంతో దర్యాప్తు చేపట్టగా దర్యాప్తును పక్కదారి పట్టించేలా లేని విషయాలు చెప్పాడన్నారు. పక్కా ఆధారాలతో ఈ కేసును ఛేదించామని అన్నారు. మర్డర్ కు పాల్పడిన చోట క్లూస్ దొరికాయని, స్క్రిప్ట్ ప్రకారమే ఇదంతా చేశాడని, నెల రోజుల్లాన్నేసుకున్నాడన్నారు. కొత్త తరహా సైబర్ మోసం, 'పెళ్లికి రండి' అంటూ మొబైల్కు లింక్ ఓటీటీలు, మిస్టరీ సినిమాలు చూసే ఇదంతా చేశాడని అన్నారు. ఈ విషయం బాలుడి తల్లిదండ్రులకు కూడా తెలియదని, మర్డర్ జరిగిన తర్వాత కాస్త భయం భయంగా ఉన్న బాలుడిని అతని తల్లి నువ్వేమైన చేశావా అని అడిగితే రెండవ రోజు నువ్వే పట్టించేలా ఉన్నావని అన్నా డని ఆమె విచారణలో తెలిపిందన్నారు. మేము డబ్బులు ఇవ్వకుండానే ఓ ఫోన్ కొనుకున్నాడని, అదెలా వచ్చింది అంటే సమాధానం చెప్పలేదని తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు సీపీ తెలిపారు. అనంతరం బాలుడిని ప్రశ్నించడంతో నిజం అంగీకరించినట్టు తెలిపారు. బ్యాట్ కొనీయమని అడగాలంటే ఫ్యామిలీ మొత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని అందుకే దొంగతనం చేసేందుకు సిద్ధమైనట్లు బాలుడు విచారణలో వెల్లడించినట్లు సీపీ వెల్లడించారు. సహస్ర హత్య కేసులో నిందితుడైన బాలుడిని జువైనల్ హోంకు తరలిం చారు పోలీసులు. అంతకుముందు అతడిని జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరిచారు.

# సురవరం సుధాకర్ రెడ్డి ఆకాలమరణం పార్టీకి తీరని లోటు

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



రాజేంద్రనగర్, ఆగష్టు 23 (ప్రజా జ్యోతి)

కమ్యూనిస్టు యోధుడు మార్క్సిస్టు మేధావి సిపిఐ అఖిలభారత మాజీ ప్రధాన  కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం చెందడం దిగ్భ్రాంతిని కలిగించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి సిపిఐ నాయకులతో కలిసి జంగయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండి విద్యార్థి యువజన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ విప్లవా ల వైపు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించి సిపిఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ ఎంపీగా ప్రజలకు సేవ చేసిన మహా నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. ఇలాంటి విప్లవ నాయకులను కోల్పోవడం ప్రజా పోరాటాలకు ఉద్యమాలకు నష్టం కలిగిస్తాయి సుధాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగించడానికి ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకుడు పుస్తకాల నర్సింగరావు, పానుగంటి పర్వతాలు, రామస్వామి ఓరుగంటి యాదయ్య ,రామకృష్ణ, బుద్ధుల జంగయ్య,

జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు లింగం, ఆర్ యాదగిరి, పల్నాటి యాదయ్య, రియాజ్, నరసింహారెడ్డి,,

చందు యాదవ్, సత్తిరెడ్డి, ఆనంద గౌడ్, పాలమాకుల శ్రీశైలం, మంజుల, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి



**యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుబ్బాక రామచందర్**

**సీపీఎం మహేశ్వరం మండల కమిటీ అధ్యక్షతన సమావేశం ఏర్పుల శేఖర్**

మహేశ్వరం, ఆగస్టు 23,(ప్రజా జ్యోతి) రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుబ్బాక రామచందర్ అన్నారు.సీపీఎం మహేశ్వరం మండల కమిటీ సమావేశం ఏర్పుల శేఖర్ అధ్యక్షతన మహేశ్వరం మండలం కేంద్రంలోని బీసీ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుబ్బాక రామచందర్ హాజరై, మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభాని కంటే ముందే జిల్లాలో రైతులు సాగు చేస్తున్న సాగు విస్తీర్ణంపై అంచనా వేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయయ్యాని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు,ఎమ్మెల్యేలు అట్లాగే బిజెపికి చెందిన భారతీయ కిసాన్ సంగ్ నాయకత్వం రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు .బిహార్ రాష్ట్రంలో జరుగబోతున్న ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా వున్న ఓట్లను తొలగించి, అక్రమ పద్ధతుల్లో అధికారంలోకి రావాలని బిజెపి కుట్ర పన్నుతున్నది. దాదాపు 65 లక్షల ఓట్లను ఎన్నికల కమిషన్ తొలగించింది. ఇందులో అత్యధికంగా మైనారిటీలు, ప్రతిపక్షాలకు సంబంధించిన ఓట్లే వున్నాయి. బిజెపికి వ్యతిరేకంగా ఓట్లేస్తారని భావించి తొలగించింది. ఎస్సీ నియోజకవర్గాలలో 40 నుండి 60 శాతం ఓట్లను తీసేసింది. ఎన్నికల కమిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అండదండలతో బిజెపి ఆ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కుట్రపన్నుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్రప్రభుత్వం పార్లమెంటులో చట్టం తీసుకు రావాలని, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, బిసిలకు సంబంధించిన రిజర్వేషన్లు మైనార్టీలు పొందకూడదని అక్రమ పద్దతులలో బిజెపి నాటకమాడుతున్నది. బిజెపి పాలిత రాష్ట్రాల్లైన గుజరాత్, యు.పి మరియు ఇతర రాష్ట్రాల్లో మైనార్టీలకు బిసి రిజర్వేషన్లు అమలుచేస్తూ, తెలంగాణలో దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నది. ముస్లిముల్లో దూదేకుల తదితర అట్టడుగు తరగతుల వారున్నారు. వెనుకబడినవారు కాబట్టే వారికి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు కాదన్న విషయాన్ని మండల్ కమిషన్ కూడా చెప్పింది. బిసిల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర. ఇప్పటికైనా బిజెపి ఆ పద్ధతులను ఉపసంహరించుకొని, రాష్ట్రంలో బిసిలకు రిజర్వేషన్లు అమలు జరిగేలా, కేంద్రంలో చట్టం చేయాలని ఒత్తిడి తేవాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని, కలిసి వచ్చే శక్తులన్నింటినీ కలుపుకొని ఐక్యంగా ఉద్యమించాలి. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి మన హక్కుల్ని సాధించుకునేందుకు సన్నద్ధం కావాలి. అలాంటి కార్యక్రమానికి సిపిఐ(ఎం) పార్టీ మద్దతునిస్తుందని తెలియజేస్తున్నాం. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు రవికుమార్, జంగయ్య, ప్రకాష్, జగన్ లు పాల్గొన్నారు.

---

# కార్మిక హక్కులను కలిసికట్టుగా సాధించుకోవాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రకుమార్**





రాజేంద్రనగర్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి) కార్మిక హక్కులను కలిసికట్టుగా సాధించుకోవాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్ర కుమార్ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండల పరిధిలో భవన నిర్మాణ కార్మిక సంఘాల మహాసభ ఖాళీ మందిర్ అడ్డా దగ్గర బివిద్యా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ హాజరయ్యి



మాట్లాడుతూ ప్రతి కార్మికుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. కార్మికులందరూ కూడా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోవాలన్నారు. కార్మిక హక్కులను కలిసికట్టుగా సాధించుకోవాలి, అలాగే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా బాకీ అశోక్, కార్యదర్శి నడిమిగిరి ఇంద్రప్ప,కోశాధికారి ఇంటి వెనక మధు, ఉపాధ్యక్షులు కురువ ఉసేనప్ప, సహాయ కార్యదర్శి గుండ్లపల్లి వెంకటప్ప, ఉపాధ్యక్షులు ఊరి ముందరి హుస్సేన్ అప్ప, కమిటీ సభ్యులుగా జి శేఖర్ జిట్టప్ప సాయప్ప నరేష్ మణిక్కప్ప లాలు భగవంతు నాగప్ప భీమ్మా నరేష్ లను ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు యాదగిరి, జిల్లా నాయకులు సుభాష్,

జగను, సురేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

---

## పై చదువులకై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థికి చేయూతనందించిన పుప్పాల భాస్కర్



కుత్బుల్లాపూర్ ఆగస్టు 23(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్‌కు చెందిన ఎం. వినోద్ కుమార్ , మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ గ్రామానికి చెందినవారు. చదువు నిమిత్తం సుభాష్ నగర్‌లో స్థిరపడి, ఇప్పటికే ఎంఎస్సీ, పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రస్తుతం పై చదువులకై బయో కెమిస్ట్రీలో సి. సి. స్.ఐ.ర్ కోర్సు చేయడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ, అవసరమైన పుస్తకాలు కొనలేని పరిస్థితిలో ఉన్నారు.ఈ విషయాన్ని 129వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ వినోద్ తెలియజేయగా, భాస్కర్ వెంటనే స్పందించి కావలసిన పుస్తకాలను తెప్పించి వినోద్‌కు అందజేశారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ %–% "వినోద్ తన చదువును ఆపేస్తున్నాడనే విషయం తెలిసి నాకు చాలా బాధ కలిగింది. ఆయన మా పార్టీ కార్యకర్త కాకపోయినా, సహాయం లభిస్తుందనే విశ్వాసంతో నన్ను సంప్రదించారు. మానవతా దృక్పథంతో కావలసిన పుస్తకాలను అందజేశాను. భవిష్యత్తులో వినోద్ ఉద్యోగం పొందిన తర్వాత, ఆయన కూడా పదిమంది పిల్లలకు సహాయం చేస్తే సమాజానికి ఉపయోగం జరుగుతుంది" అని తెలిపారు.

## జానపదాలకు ఘన సన్మానం

**డా. తలారి డాకన్నా, డా. ఆశీర్వాదంను సన్మానించిన తెలుగు విశ్వవిద్యాలయ పెద్దలు**





చేవెళ్ల ఆగస్టు 23(ప్రజా జ్యోతి): ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అనిల్ ఆర్ట్స్ క్రియేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో జానపద కళాకారులను ఘనంగా సన్మానించారు. చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామానికి చెందిన డా. తలారీ ఆశీర్వాదం డా. తలారీ ఢాకన్నను ఘనంగా సన్మానించారు. సాంకేతికత పరిజ్ఞానంతో అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో కూడా మరుగున పడుతున్న జానపద కళలను కాపాడుతూ... యాక్షగానాలను ఆడుతూ... ఆడిస్తూ... ఎంతోమంది కళాకారులను తీర్చిదిద్దుతూ.. కళలను కాపాడుతున్నందుకు జానపద యాక్షగానాలపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నందుకు ఇద్దరు అన్నదమ్ములను సన్మానించి యూనివర్సిటీ పెద్దలు అభినందనలు తెలిపినారు. జానపద కళలు మనుషులకు ఎదురైనా కష్టాల్లోంచి పుట్టినయని, కళలకు ఉద్యమాలకు ఊపిరి పోసే ఘన చరిత్ర ఉందని వేదికపై వర్సిటీ పెద్దలు అన్నారు. మానవ సమాజం విజ్ఞానానికి ఎంత చేరువైన విలువలు పంచిన మూలాలు మరువొద్దన్నారు. ఈ మూలాలు గ్రామీణ ప్రాంతంలో అక్కడక్కడ సజీవంగా ఉన్నాయనిదానికి అక్నాపూర్ గ్రామమే నిలువెత్తు నిదర్శనం అన్నారు. అనంతరం డాక్టర్ డాకన్న ఆశీర్వాదం మాట్లాడుతూ... కళా రంగంలో రాణించేందుకు గ్రామీణ ప్రాంత పెద్దలే ఆదర్శమని గ్రామీణ ప్రాంతంలో అన్న పదాలు పడుతూ... గ్రామీణ నేపథ్యంలో పుట్టి పెరిగామని రైతు కూలీలు కష్టాల మారుస్తరని చెప్పారు.

# ప్రతి ఒక్కరు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వేయాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**7వ డివిజన్ పావని హార్మోని విల్లాస్ లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**

రాజేంద్రనగర్, ఆగష్టు 23 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త వేరుచేసి వేయాలి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 1వ డివిజన్ పావని హార్మోని విల్లాస్ లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పమన్నారు.ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి






చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ శంకరయ్య, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పథకం పేదింట్లో వరం



సికింద్రాబాద్ ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)

పేద,మధ్య తరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెండ్లి అంటే ఆర్థికంగా ఎంతో భారంతో కూడుకున్న విషయమని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.శనివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాలానగర్ మండల పరిధిలోని15మంది లబ్ధిదారులకు షాదీము బారక్ పథకం ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేదలకు కొంత చేయూత అందించడం ద్వారా అండగా నిలవాలనే ఆలోచనతోనే నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు.కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ క్రింద ఒక్కో లబ్ధిదారుకు 1లక్ష116రూపాయలు అందిస్తు వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.అంతేకాకుండా శుభకార్యాల నిర్వహణకు ప్రయివేట్ ఫంక్షన్ హాల్స్ కు లక్షల రూపాయలు చెల్లించాల్సి వస్తుందని,దీనిని దృష్టిలో ఉంచుకొని నామమాత్రపు అద్దెతో మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు.ప్రజలకు లబ్ది కలిగే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**రక్తదానం మరొకరికి ప్రాణదానం..**

రక్తదానం మరొకరికి ప్రాణధానమని ఎమ్మెల్యే అన్నారు.శనివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని బ్రహ్మకుమారి భవనంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.సుమారు 250మంది ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.ముఖ్యంగా ఈ రక్తదాన శిభిరంలో 50మంది సైనికులు రక్తదానం చేయడం అందరికి స్ఫూర్తిగా నిలిచింది.రక్తదానం చేసిన వారిని ఎమ్మెల్యే అభినందించి సర్టిఫికెట్ లను అందజేశారు.శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడినట్లు అవుతుందని అన్నారు.దాది ప్రకాష్ మణి పుణ్య తిథి సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న 8వేల బ్రహ్మకుమారి బ్రాంచిలలో ఈ నెల 22నుండి 25వరకు రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు.గిన్నీస్ రికార్డ్ లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు ఎమ్మెల్యేకు వివరించారు.సేకరించిన రక్తాన్ని ఆర్ వి ఎం ట్రస్ట్ కు అప్పగించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్,బేగంపేట కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి,టి మహేశ్వరి,బాలానగర్ తహసీల్దార్ కార్యాలయ ఆర్ఐ నాగమణి,డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి,నాయకులు శ్రీహరి,ఖలీల్,శేఖర్,నాగులు,ఆరీఫ్, నోమాన్,జమీర్,బ్రహ్మకుమారి సభ్యులు గండయ్య,సత్యనారాయణ,సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులు, నిమర్జనం ఇలాంటి అసౌకర్యం కలవకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి






**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందించాలి**

**అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి**

**ఎబండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**గణేష్ నవరాత్రులు, నిమర్జనం 100 రోజుల ప్రణాళికపై మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం**

రాజేంద్రనగర్, ఆగష్టు 23 (ప్రజా జ్యోతి) గణేష్ నవరాత్రులు, నిమర్జనం ఇలాంటి అసౌకర్యం కలవకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం, వంద రోజుల ప్రణాళికపై శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకవర్గం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో హెచ్ఎండబ్ల్యూఎస్, విద్యుత్, దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, ట్రాఫిక్ పోలీసులు నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహి ంచిన మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర.

ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఏర్పాట్లు నిర్వహణ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ బ్రిడ్జి, పిరం చెరువులో నిర్వహించే గణేష్ నిమర్జనం ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రీ వెరిఫికేషన్ చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేయాలన్నారు. రుతుపవన అత్యవసర బృందం కార్యచరణ ప్రణాళిక వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. ట్రేడింగ్, లైసెన్స్, జననం, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. భవన నిర్మాణ అనుమతులపై ఎప్పటికప్పుడు పరిశీలించాలని, అనుమతి లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలన్నారు. స్ట్రీట్ వండర్స్ జోన్స్ విధానం, భువన్ జియో టాకింగ్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, ఆన్ అసైన్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు ఇంజనీరింగ్ విభాగంలో వివిధ అవార్డులలో అభివృద్ధి పనుల పురోగతి నూతన పనులు చేప ట్టుట గురించి కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. వీధి దీపాల నిర్వహణ రిపైర్స్ ఎప్పటికప్పుడు చేయాలని, వన మహోత్సవ కార్యక్రమంలో టార్గెట్ ప్రకారం ఒక్కరు నాటి వాటిని రక్షించాలన్నారు. మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండి టార్గెట్ ప్రకారం పనులు త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, విద్యుత్, రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ఎం డబ్ల్యూఎస్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి గో బ్యాక్ అంటూ విశ్వకర్మల భారీ ర్యాలీ

### భిక్షాటన కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన విశ్వబ్రాహ్మణ సోదరులు

### ఎల్బీనగర్ చౌరస్తాలో మార్మోగిన మార్వాడి గో బ్యాక్ నినాదం





**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)** కుల వృత్తులను ధ్వంసం చేస్తున్న మార్వాడి గో బ్యాక్ అంటూ ఎల్బీనగర్ చౌరస్తాలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలు శంఖారావం పూరించి భారీ ర్యాలీ నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర నాయకులు నారోజు జగ్జీవన్ చారి నేతృత్వంలో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ముద్దుబిడ్డలు సాగర్ రింగ్ రోడ్డు నుండి ఎల్బీనగర్ చౌరస్తాలో గల తెలంగాణ మలిదశ అమరవీరుడు శ్రీకాంత చారి విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టి విశ్వకర్మ ముద్దు రా మార్వాడి వద్దురా అంటూ మార్వాడీలకు వ్యతిరేకంగా నినదించారు.ఈ సందర్భంగా నారోజు జగ్జీవన్ చారి మాట్లాడుతూ వంశపారంపర్యంగా కార్పెంటర్ వృత్తిని జీవనోపాధిగా చేసుకొని జీవిస్తున్న తమ విశ్వకర్మ జాతి కులవృత్తిపై మార్వాడీలు దాడి చేసి తమ కులవృత్తిని ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. అంతటితో ఆగకుండా విశ్వకర్మల కులవృత్తిపై చెడు ప్రచారం చేస్తూ కస్టమర్లను తమకు దూరం చేయాలనే కుట్రలకు ఆజ్యం పోస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల ఆత్మహత్యల రెండవ వరుసలో విశ్వబ్రాహ్మణుల ఆత్మహత్యలు ఉంటున్నాయన్నారు. కులవృత్తిని నమ్ముకొని జీవించే తాము మార్వాడీల రాకతో పనులు లేక ఆర్థిక ఇబ్బందులు తలెత్తి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయన్నారు.నేడు పల్లెటూరు నుండి పట్నం వరకు ఎక్కడ చూసినా ఏ వ్యాపారాల్లో అయినా మార్వాడీలే కనిపిస్తున్నారు. మార్వాడీల కులవృత్తులపై దోపిడీ ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో విశ్వబ్రాహ్మణులందరం ఇలా రోడ్డుపైకి చేరి భిక్షాటన చేసుకునే పరిస్థితులు దాపురిస్తాయని ప్రభుత్వానికి తెలిసేలా ఒక చిన్న కార్యక్రమానికి రూపం ఇచ్చామన్నారు.ఇప్పటికైనా మార్వాడీలు తెలంగాణ రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఇప్పటివరకు ఎంతో ఓపికగా చూస్తూ ఊరుకున్నామని ఇంకా ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. బ్రతుకుతెరువు కోసం తెలంగాణ రాష్ట్రానికి వచ్చి బానిసలుగా మమ్మల్ని చూస్తే సహించేది లేదని ఖబర్దార్ మార్వాడి అన్నారు.మా భిక్షాటన, ర్యాలీ కార్యక్రమానికి సహకరించిన పోలీసులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మొక్కురోజు పరిపూర్ణాచారి, కాసోజు మహేష్ చారి, ముక్కు రోజు యుగేందర్ చారి, వెలకుర్తి చంద్రశేఖర్ చారి, పర్వతం శ్రీనివాసచారి, పడకంటి వెంకటాచారి, ఆందోజు శ్రీనివాస్ చారి, దంతోజు ప్రభాకర్ చారి, చెన్నోజు వెంకటాచారి, రఘు నారోజు, అందోజు సువర్ణాచారి,నారోజు కొండల చారి, సంబోజు మాధవాచారి, కొండోజు వేణుగోపాల్ చారి, పోలోజు రమేష్ చారి, చెన్నోజు సింహాద్రి, యాదాచారి, పద్మ లింగాచారి, చలకుర్తి విష్ణు, సురేందర్, మల్లేష్, కంచయ్య చారి, రాజు, నరేష్, శ్రీనివాస్ వంగర తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ కట్టడాలు, అక్రమ సెల్లార్ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి



### బండ్లగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు

### బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రకు వినతిపత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాజేంద్రనగర్, ఆగష్టు 23 (ప్రజా జ్యోతి)** బండ్లగూడ మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ కట్టడాలు, అక్రమ సెల్లార్ల తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ కట్టడాలు, అక్రమ సెల్లార్ తవ్వకాల వల్ల జరుగుతున్న ప్రమాదాల గురించి చర్యలు తీసుకొని ప్రభుత్వ సంపదను కొల్లగొట్టే అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని శనివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర కు బండ్లగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమ సెల్లార్ తవ్వకాలతో పాటు అక్రమ కట్టడాలు యదేచ్చగా జరుగుతున్న విషయం ఇదివరకే పలు పత్రికలలో ప్రచురించడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ ఎటువంటి భయం లేకుండా ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు కొల్లగొడుతూ అక్రమార్కులు యదేచ్ఛగా అక్రమ కట్టడాలు చేపడుతున్నారు.ఈ విషయం పట్ల కమిషనర్ సానుకూలంగా స్పందించి, అక్రమ కట్టడాలు చేపడుతున్న వారిపై వర్షాకాలంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ సెల్లార్లు తవ్వుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఒకవేళ ఎటువంటి చర్యలు తీసుకోకపోతే ఈ సమస్యని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేంత వరకు న్యాయపోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల సుదర్శన్, శంకర్, విష్ణు ,రాంప్రసాద్ రావు ,రవీందర్ ,మల్లేష్ ,హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



### గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్

### శంషాబాద్ మున్సిపాలిటీ తొండుపల్లి చెరువును పరిశీలించిన శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, సిఐ నరేందర్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఆగష్టు 23 (ప్రజా జ్యోతి)** వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి తీసుకోవాలని శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.వినాయక చవితి సందర్భంగా వినాయకుల నిమర్జనం కొరకు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి, పోశెట్టి కూడా చెరువులను శనివారం శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్,సిఐ నరేందర్ రెడ్డి, శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ సుమన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి అన్నారు.గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకున్న ప్రాంతాల్లో నిత్యం సీసీ కెమెరాలు నిఘాలో ఉండాలన్నారు.ముఖ్యంగా మైక్ సెట్లు,డీజేలా వాడకంపై ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటించాలన్నారు రాత్రి 10 దాటిన తర్వాత ప్రజలకు ఇబ్బంది కలగకుండా సౌండ్ సిస్టంను నిలిపివేయాలని సూచించారు.కుల,మత రాజకీయాలకతీతంగా భద్రత ఏర్పాట్లు చేసిన చెరువుల్లోనే నిమజ్జనం చేయాలన్నారు. నిమజ్జనం వేడుకల్లో పంతాలకు పోకుండా భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకునేలా అందరూ పాల్గొనాలన్నారు. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా నిమజ్జనం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ ఏఈ నరేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.